## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు : కలెక్టరు

### శ్రీశైలంలో ప్రజల మధ్యన కలెక్టరు,జేసి, ఎస్పీ



**నంద్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని శ్రీశైలంలో మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. శనివారం శ్రీశైలంలో గంగాధర మండపం వద్ద నుంచి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టరు టి నిశాంతిలు ప్రజల మధ్యల నడుచుకుంటూ శ్రీకృష్ణదేవరాయ గోపురం వద్ద మెడికల్ క్యాంపును సందర్శించి వైద్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్‌లోని భక్తులతో కలెక్టరు మాట్లాడారు. వారు కొన్నిచోట్లమంచినీటి సరఫరా కొరతగా ఉన్నట్లు భక్తులు కలెక్టరు దృష్టికి తెచ్చారు. యుద్ద ప్రాతిపదికనా క్యూలైన్లలో ఉన్న భక్తులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. ప్రాంగణమంతా కలియతిరిగారు. ఎక్కడా ఎలాంటి చిన్న ఇబ్బందులు ఎదురుకాకుండా చూశారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వామి అమ్మవార్ల దర్శనాన్ని భక్తులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని దేవస్థానం అధికారులకు సూచించారు. పట్టణంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర వైద్యచికిత్సలు కూడ అందించాలని అదేశించారు. పాదాలంకరణ శ్రీస్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, డిఈఈ నరసింహారెడ్డికి తగిన అదేశాలు జారీచేశారు.


# కర్నూలు | నంద్యాల వార్త

19 ఫిబ్రవరి, 2023 ఆదివారం, పేజీలు 4








## శివనామస్మరణతో...
# మార్మోగిన శ్రీశైలక్షేత్రం

- ప్రభోత్సవంలో ఊరేగిన శ్రీస్వామిఅమ్మవార్లు
- నందివాహనసేవలో ఆలయ ఉత్సవం
- పాగాలంకరణతో బ్రమరాంబాదేవిని మనుమాడిన మల్లన్న
- వేదమంత్రాల నడుమ నేత్రనందంగా కల్యాణోత్సవం

పరమేశుడు మల్లికార్జుననిగా...పరాశక్తి భ్రమరాంబగా కొలువైయున్న దివ్యక్షేత్రం...శ్రీశైలం ఈ మహక్షేత్రం శివశక్తిమయం,సృష్టికి ఆదియైన ఆ పరంజ్యోతే... మల్లికార్జునుడు.ఆ దివ్యజ్యోతి ప్రధమస్పందనమైన నాదమే...భ్రమరాంబ. ఆ యిరువురి ఏకరూపానికి ప్రతి రూపమే...శివశక్తాత్మమైన ఈ దివ్యస్థలం.మనసుకీ,మాటకీ అందని పరతత్త్వానికి ఈక్షేత్రం...ప్రతీక.కాగా నాదమే సర్వమంత్రాలకు మూలం.అటువంటి నాదస్వరూపిణే భ్రమరాంబ.అందుకే ఈ అమ్మవారు సర్వమంత్ర స్వరూపిణిగా కీర్తింపబడుతున్నారు.ఆ జగన్మాత కరుణ అనంతం...ఆ వాత్సల్యం అపారం...అమ్మ అనుగ్రహం అమేయం.ఆదిదంపతుల నడుమ శివనామస్మరణం మారుమ్రొగుతుంది.

శ్రీశైలంప్రాజేక్టు, ఫిబ్రవరి 18 , ప్రభాతవార్త

• వివరాలు 2లో



## సైకో పాలనపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి

**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా జగన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని అడుగడుగునా ఖూనిచేస్తు, పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలను అణిచివేస్తున్నారని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెటి వెంకటేశ్వర్లు అరోపించారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో చంద్రబాబునాయుడు సభను అడ్డుకోవడాన్ని నిరసిస్తు శనివారం నగరంలోని బుధవారపేట డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి తాను రచించిన రాజ్యాంగాన్ని తానే కాపాడుకోవాలని కోరుతూ పార్టీ నాయకులు పి జి నరసింహులు యాదవ్, యస్ అబ్బాస్, కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడు లేనివిధంగా పోలీస్‌వారు చంద్రబాబు యొక్క కాన్వాయ్‌ని అడ్డుకొని రోడ్డుపై పోలీస్ వాహనాలను అడ్డుపెట్టి వారిని వెళ్లకుండా వారించే ప్రయత్నం చేశారంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పోలీస్‌వారిని వారి వారి పార్టీకార్యకర్తలకంటే హీనంగా చుస్తున్నారని అర్థమయిందన్నారు. ప్రతిపక్ష పార్టీలను, ప్రజాస్వామ్యాన్ని మంటగలుపడమే పనిగా పెట్టుకున్నారని ఇప్పటికే చివరి అంకంలో వున్న వైసీపీ పాలన అరిపోయే దీపంలా కొట్టుమిట్టాడుతుందన్నారు. పోలీస్ అధికారులు ఇప్పటికైనా మీ విధుల నిర్వహణలో చట్టపరంగా, న్యాయపరంగా, రాజ్యాంగబద్దంగా నడుచుకోవాలని సూచించారు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలు రాష్ట్రంలో జగన్ అప్రజాస్వామిక విధానాల వల్ల ప్రజలు విసిగిపోయారు. ఎన్నికల కోసం ఎదురుచుస్తున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ గెలుపు తధ్యమని ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న నియంత, సైకో పాలనపై రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఈవిషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కె పరమేష్, రామాంజనేయులు, పోతురాజు రవికుమార్, సత్రం రామకృష్ణుడు, హనుమంతరావుచౌదరి, ఏసన్న, నాగరాజుయాదవ్, రమేష్‌బాబు, జూటూరి రవి, చంద్రశేఖర్,నరేంద్రనాథ్, ఇలియాజ్, రమీజ్, అఖీల్,చంద్రమోహన్ తదితరులుపాల్గొన్నారు.



## యాగంటిలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేడుకలు






**బనగానపల్లె, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** మండలంలోని శ్రీ ఉమామహేశ్వర శైవక్షేత్రానికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు.తెల్లవారుజాము నుండి ఆలయ అర్చకులు శ్రీ ఉమామహేశ్వరులకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు,సహస్ర నామావళి పూజలు,కుంకుమార్చనలు,ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన శివదీక్ష మాలాధారులు,భక్తులు యాగంటికి చేరుకోని పెద్దకోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించి ఓం నమ:శివాయ,శంబో శంకరా అంటూ శివనామస్మరణతో మారుమోగింది.తదనంతరం శ్రీ ఉమామహేశ్వరులకు పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,ప్రత్యేక అధికారి హరిచంద్రారెడ్డిలు ఉదయం 8గంటల తరువాత నుండి ప్రత్యేక అభిషేకాలను ఆపివేసి భక్తులకు ఇబ్బంది లేకుండా వేలాది తరలివచ్చిన భక్తులకు దర్శన సదుపాయం కల్పించారు.భక్తులు పెద్దకోనేరు వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఆలయం వద్దకు చేరుకుని శ్రీ ఉమామహేశ్వరులను దర్శించుకున్నారు.ఎండలు పెరుగుతుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట షామియానాలు,మంచి నీటి సదుపాయాలు కల్పించారు.దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి కుమారులు చల్లా రాజ్యాభిషేఖర్‌రెడ్డి,జూనియర్ చల్లా రామకృష్ణారెడ్డిలు యాగంటి ఉమామహేశ్వరులను దర్శించుకున్నారు.ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, యాగంటిపల్లె వైసీపీ నాయకుడు బండి బ్రహ్మానందరెడ్డి,అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు అందజేశారు.తదనంతరం దివంగత ఎమ్మెల్సీ భగీరథరెడ్డి తనయులు శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదాన సత్రానికి చేరుకుని అక్కడ పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకు న్నారు.

## హైవేపై కారు-ఆటో ఢీ
### - నలుగురి పరిస్థితి తీవ్ర విషమం

**నంద్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** నంద్యాల-ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై శనివారం శిరివెళ్ళ వద్ద కారు ఆటో ఢీకొనింది. కారు ఆటోను ఢీకొన్న సమయంలో రోడ్డుపక్కనే ఉన్న కాల్వలోకి ఆటో పడిపో యింది. ఆటోలో ప్రయాణిస్తున్న వారికి తీవ్రగాయాలు అయ్యాయి. అక్కడికొచ్చిన స్థానికులు ఆటలో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. 108 ద్వారా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదంలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. సిఐ చంద్రబాబునాయుడు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆళ్లగడ్డ తాలూక రుద్రవరం మండలం కోటకొండ యల్లావత్తుల గ్రామాల మధ్య మోటార్ సైకిల్ ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొనడంతో అక్కడికక్కడే స్పృహతప్పి పడిపోయారు. రుద్రవరం మండలం పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన వీరు నంద్యాలకు వస్తుండగా మోటార్ సైకిల్ చెట్టుకు ఢీకొని వీరి పరిస్థితి విషమంగా ఉండడంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## పెచ్చులూడుతున్న తహశీల్దార్ కార్యాలయం

**దేవనకొండ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో కార్యాలయ సిబ్బంది అనునిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహించే పరిస్థితి దాపురించింది. మండల పరిధిలోని 44గ్రామాల నుండి పనుల నిమిత్తం ప్రజలు అనునిత్యం తహశీల్దార్ కార్యాలయానికి వస్తుంటారు. అయితే తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో బిల్డింగ్‌పై పెచ్చులు ఊడి పడుతూ ఉండడం వలన ప్రజలు అనేక సమయాలలో ప్రమాదాన్ని సైతం తప్పించుకోవడం పరిపాటిగా మారిపోయింది. తహశీల్దార్ కార్యాలయ భవనాలను చూస్తే పనులు చేయించుకోవడానికి,కార్యాలయానికి రావడానికి కూడా ప్రజలు హడలెత్తిపోవాల్సిందే. మరోపక్క తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది కార్యాలయంలో కూర్చోవాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని విధులు కొనసాగిస్తున్నారు. ఇదివరకే జిల్లా ఉన్నతస్థాయి అధికారులు తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థ పరిస్థితి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదికలు పంపినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.



:- భయాందోళనలతో సిబ్బంది విధుల నిర్వహణ

## యాగంటిలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి)** యాగంటిక్షేత్రంలో శనివారం రాత్రికి భక్తుల జాగరణకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.మహాశివరాత్రి పర్వదిన వేడుకలు కావడంతో యాగంటి క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుంది.పెద్దకోనేరు పరిసరాలు,ఆలయ పరిసరాలు,గృహాలయా పరిసరాలు,అన్నదాన సత్రాల వద్ద ఎక్కడ చూసిన భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.ఈ ఉత్సవాలు ఈనెల 21వ తేది వరకు జరగనున్నాయి.ఐదు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు యాగంటిలో జరగనున్నాయి.అదే విధంగా క్షేత్రానికి దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చేందుకు పలుచోట్ల తాగునీటి సౌకర్యం కల్పించారు.శివరాత్రి జాగరణ సందర్భంగా రాత్రంతా జాగరణ చేసే భక్తుల కోసం రేలారే రెలా ప్రదర్శన,పౌరాణిక నాటకాలు ప్రదర్శించేలా ఆలయ ఈవో,చైర్మన్,ప్రత్యేక అధికారి ప్రత్యేక చర్యలు చేపట్టారు.బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు పర్యవేక్షణలో ఎస్ఐలు పి.రామిరెడ్డి,రామాంజనేయరెడ్డి,జగదీశ్వరరెడ్డి,సీఎం రాకేష్‌ల ఆధ్వర్యంలో వారి సిబ్బంది యాగంటి క్షేత్రంలో తగు బందోబస్తు నిర్వహించి ఉత్సవాలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు.వేలాదిగా తరలివస్తున్న శివభక్తులకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం కల్పిస్తున్న ఉచిత భోజన సదుపాయాలను అన్నదాన సత్రం అధ్యక్షులు ఎం.దస్తగిరిరెడ్డి,పారిశ్రామికవేత్త,మాజీ ఆలయ చైర్మన్ దొనపాటి యాగంటిరెడ్డి,వై.రామారెడ్డిలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ పాలక మండలి సభ్యులు హను మాన్ కుమార్,పుల్లారెడ్డి,బసప్ప,అర్చకులు మహేష్ శర్మ,సత్యమయ్య శర్మ,కిషోర్ కుమార్ శర్మ,లోక్‌నాథ్‌శర్మ,రాఘవేంద్ర శర్మ,చిన్నా,ప్రవీణ శర్మ,ఆలయ సిబ్బంది ప్రసాద్,రమేష్,ఆర్కియాలజి అధికారి అశ్వన్,శివమాలాధారణ స్వాములు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బ్రహ్మగుండంలో పొటెత్తిన భక్తజనం

### - ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**వెల్దుర్తి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త :** జిల్లాలోని శైవక్షేత్రాలలో ప్రసిద్దిగాంచిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో మహిమాన్వితుడు బ్రహ్మగుండేశ్వరుడిగా కామేశ్వరిసహితబ్రహేశ్వరస్వామి భక్తులను అలరించాడు .బ్రహ్మగుండం ఆలయ కమిటీ చైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డి,ఆలయ ఇఒ టి.హనుమంతరావుల ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 21వ తేది వరకు శివరాత్రి బ్రహోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా శనివారం వేకువజామున నుంచే భక్తులు బ్రహ్మగుండానికి వేలాదిగా తరలివచ్చారు.భక్తులు అశేషసంఖ్యలో హాజరై పవిత్ర కొనేరులో స్నానం ఆచరించి ఆలయంలోని బ్రహ్మేశ్వరస్వామికి, అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.వెల్దుర్తి గ్రామపెద్దలు బొమ్మన కుటుంబీకులు బ్రహ్మగుండం మాజీ చైర్మెన్ బొమ్మనసుబ్బారెడ్డి,జిల్లాతేదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి,ఎంపిపి బొమ్మన సరళారవిరెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,నాయకులు,ప్రముఖులు డోన్ ఆర్డీఓ వెంకటరెడ్డి,డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి కుటుంబసమేతంగా ఆలయానికి వచ్చి స్వామి,అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు.ఆలయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు ఉదయం 11-05గంటల వరకు వేదపండితులు నిర్వహించారు.రాత్రి 12గంటల తర్వాత స్వామి వారి కళ్యాణోత్సవం అశేషభక్తజనుల నడుమ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య,దేవాలయ ప్రాకారం చుట్టూ స్వామివారికి శేషవాహనోత్సవం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆలయఛైర్మెన్, ఇఒలు మాట్లాడుతూ 19.2.2023న ఆదివారం పారాయణం,దీక్షాహోమం,20.2.2023న సోమవారం సాయంత్రం గం.5-30నిమిషాలకు శ్రీబ్రహేశ్వరస్వామి వారు గంగాదేవి గౌరీదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తులతో రథోత్సవం,21.2.2023న మంగళవారం వసంతోత్సవం ఉంటుందన్నారు.తేరు ప్రాంతంలో బండలాగుడు పోటీలు సైతం నిర్వహిస్తున్నామన్నారు.అదేరోజు రాత్రి 7.30 గంటలకు వెల్దుర్తి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం ఉంటుందన్నారు.



## శివనామ స్మరణతో మార్మోగిన భోగేశ్వరం

### - ఎటు చూసినా ఎక్కడ విన్నా.. శివనామస్మరణే

**గడివేముల, ఫిబ్రవరి18, ప్రభాతవార్త ;** దక్షిణకాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉభయ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దుర్గా భోగేశ్వరానికి చేరుకుని పంచమకోనేరులో పవిత్ర స్నానం ఆచరించి శివనామస్మరణతో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ, గిరిధర్‌శర్మలు దుర్గాసమేత భోగేశ్వరస్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తుల దర్శనం కొరకు క్యూలైన్‌లలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తుల రాకపోకల కోసం ఏపీఎస్‌ఆర్‌టీసీ వారు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు. ఆర్యవైశ్య అన్న సత్రం, వీరశైవ, కాశిరెడ్డినాయన ఆశ్రమంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, గడివేముల ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గడివేముల మండల తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శ్రీనివాసులు, నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరికి అతిథి మర్యాదలతో శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. మహాశివరాత్రి పండగ సందర్భంగా శనివారం వేకువజామున ముందుగా గణపతిపూజ, పుణ్యావచనం, ధ్వజారోహణం పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామివారిని నందివాహన సేవతో ఆలయ ప్రవేశం చేశారు. ఆదివారం వేకువజామున నిర్వహించే దుర్గా సమేత భోగేశ్వరస్వామి వారి కళ్యాణ కార్యక్రమం నిమిత్తం దుర్గా భోగేశ్వరస్వామి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా వివిధ రకాల పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తులు ఆలయ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించిన

### వైసీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి

**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** మండలంలోని పలుకూరు గ్రామంలో శనివారం రామేశ్వర దేవాలయంలో నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా శివపార్వతుల కళ్యాణానికి,సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ఈ ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఆలయ పూజారి భాస్కరయ్య నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి శాస్రోక్తంగా పూజారి పూజలు నిర్వహించారు.అలాగే ఉదయం నుండి స్వామివారికి భక్తులు,గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోసు శ్రీనివాసులు,కుటుంబ సభ్యులు జగదీశ్వరరెడ్డి,వడ్డె వెంకటేష్,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్బంగా దేవరగట్టులో ప్రత్యేక పూజలు

**హొళగుంద,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి శనివారం మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పంపాస్వామి,మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి తదితర ప్రత్యేక పూజలు చేశారు. శివస్వాములు ఓం నమ:శివాయ అంటూ శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది. శ్రీ మాలమల్లేశ్వర స్వామి వారికి గిరిపైకి 101బిందెలతో జలాభిషేకం చేశారు. వచ్చిన భక్తులకు గుగ్గిళ్లు,వగ్గాని,అన్నదానం కమిటీ సభ్యులు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ,టెంకాయ కొడుతూ,పూలు పెడుతూ,కర్పూరం అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. నగురూరు గ్రామానికి చెందిన భక్తుడు మోకాళ్లతో గిరిపైకి ఎక్కాడు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి

## రూ.25వేలు విరాళం

**బనగానపల్లె,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి కోవెలకుంట్ల మండలం జోళదరాశి గ్రామానికి చెందిన సింగారెడ్డి సుదర్శన్‌రెడ్డి రూ.25వేలు విరాళాన్ని శనివారం ఆలయం వద్ద ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్‌కు అందజేశారు.ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులకు తమ వంతు విరాళాన్ని అందజేసినట్లు దాత తెలిపారు.రామానుజన్ ఆలయం తరుపున దాత సుదర్శన్‌రెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

**బేతంచెర్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని శైవక్షేత్రాలు మహాశివరాత్రి సందర్బంగా శనివారం భక్తులతో కిటకిటలాడాయి.ముక్కోటి దేవతలు ముచ్చటించిన ఆలయంగా పేరొందిన శ్రీ ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయంలో ఉదయం నుండే భక్తులు అభిషేకాలు,అర్చనలు చేశారు.గతంలో కన్నా ఈ మహాశివరాత్రికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది.అలాగే బుగ్గానిపల్లె వద్ద వెలసిన శ్రీ మరకత నాగలింగేశ్వరస్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.పూదోట ఆశ్రమంలో కొలువైన బేతేశ్వర శివలింగాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.సిద్దేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే మండలంలోని వివిధ శివాలయాలలో ఆయా గ్రామాల్లో భక్తులు అభిషేకాలు,పూజలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో గ్రూప్ టెంపుల్ ఈవో మద్దిలేటి,మాజీ చైర్మన్ గుండా జగన్‌మోహన్,శేషఫణిశెట్టి,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పెచ్చులూడుతున్న తహశీల్దార్ కార్యాలయం

### :- భయాందోళనలతో సిబ్బంది విధుల నిర్వహణ

### :- శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయంకు ప్రజలు

### చేరుకోవాలంటే హడలిపోవాల్సిందే..

**(మొదటి పేజీ తరువాయి)** ఇటీవల కాలంలో తేదీన తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశానికి ఆర్డీఓ హాజరై లోపల మీటింగ్ జరుగుతున్న సమయంలో ముఖద్వారం వద్ద ఉన్నటువంటి తహశీల్దార్ కార్యాలయంపై పెచ్చులూడిపడడంతో దేవనకొండ సచివాలయ ఓ సర్వేయర్‌కు త్రుటిలో తప్పిన పెను ప్రమాదంగానే భావించాల్సి వచ్చింది. కాస్త ఆలస్యమై ఉంటే ప్రమాదం జరిగి ఉండేదని అక్కడే ఉన్న ప్రజలు చర్చించుకోవడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తహశీల్దార్ కార్యాలయ నూతన భవనాన్ని నిర్మించాలని లేనిపక్షంలో కార్యాలయ మరమత్తులు నిమిత్తం తక్షణ చర్యలు తీసుకుని మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**మరమత్తులు చేపట్టాలి :- మాజీ ఎంపిటిసి సభ్యులు నరసారావు** దేవనకొండ తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రమాదం పొంచివుందని ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే మరమత్తులు చేపట్టాలని లేనిపక్షంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు.

## భక్తిశ్రద్దలతో మహాశివరాత్రి వేడుకలు

**పత్తికొండ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** మహాశివరాత్రి వేడుకలు పట్టణ,మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. శనివారం పట్టణంలోని పాతశివాలయం,తేరుబజార్,మండల పరిధిలోని మండిగిరి, బైపాస్ రోడ్డు,పార్వతి కొండపైన ఉన్న అన్ని శివాలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓం నమ:శివాయా..శంభోశంకర..నామస్మరణతో శివాలయాలు మారుమోగిపోయాయి. రాత్రి స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాల్లో గుగ్గిళ్ళు,వగ్గాని,పలహారాలు పంచిపెట్టారు. తేరుబజార్‌లో వీరభద్రేశ్వరస్వామి దేవాలయం వద్ద నందికోలు సేవ చేశారు. రాత్రంత ఆటపాటలతో జాగరణ చేసి శివరాత్రి వేడుకలు జరుపుకున్నారు.

## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**మద్దికెర,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** కర్నూలు,అనంతపురం జిల్లాల సరిహద్దున ఉన్న కసాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణస్వామి నూతన దేవాలయం నందు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ లక్ష్మీ నారాయణస్వామి నిత్య అన్నదాన సేవ కార్యక్రమంలో భాగంగా 14వ రోజు ముఖ్యఅతిథి గుంతకల్ ఆర్డీఓ రవీంద్రబాబు ముందుగా శివపార్వతులకు పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఆర్డీఓ చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిఆర్ ట్రస్ట్ ద్వారా మానవ సేవ వివిధ రకాలుగా సేవలు చేయడం,శ్రీ లక్ష్మీ నారాయణస్వామి నూతన ఆలయం నిర్మిస్తూ మాధవసేవ,పవిత్రమైన పుణ్యసేవ,నిత్యాన్నదానం చేయుట చాలా సాహసోపేత నిర్ణయం,చాలా గొప్ప విషయమని అన్నారు. పరుశురాములు ఎన్నో జన్మల పుణ్యం చేసుకుని వారి తల్లిదండ్రుల ఆశీస్సులతో ఆ దైవ నిర్ణయంతో జరుగుతున్న ఈ దివ్య కార్యక్రమంలో మమ్ములను భాగస్వాములు చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం తలారి పరుశురాముడు మాట్లాడారు. లాయర్ గురుప్రసాద్,ఆడిటర్ అక్షయ,తలారి శకుంతల,రామ్‌చరణ్ తేజ్,మల్లికార్జున స్వామి, సత్య ఇంజనీర్,రాజశేఖర్,ఆటో రాము,సరోజ,వాణి,శివరత్న,రాము,రవి,అనుమప్ప,నాగప్ప పాల్గొన్నారు.

## విజ్ఞాన సేవాసమితి ఆద్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ

**కర్నూలు రూరల్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** మండలంలోని దిన్నెదేవరపాడు పరిధిలో జగన్నాథ గట్టుపై కొలువుదీరిన రూపాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో విజ్ఞాన సేవా సమితి అధ్యక్షులు రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు మంచినీరు,చల్లని మజ్జిగ,గుగ్గిళ్ల ప్రసాదం అందచేశారు. విజ్ఞాన సేవా సమితి అధ్యక్షులు రామిరెడ్డి మరియు కోడుమూరు నియోజకవర్గ బిజెపి కన్వినర్ మీసాల ప్రేమ్‌కుమార్ తనవంతు ఆర్థిక సహాయం చేసి భక్తులకు ఎంతో శ్రద్ధతో ప్రసాదాలు వితరణ చేశారు. ముందుగా జగన్నాథ గట్టుపైకి చేరుకున్న కోడుమూరు నియోజకవర్గ బిజెపి కన్వినర్ మీసాల ప్రేమ్‌కుమార్ రూపాల సంగమేశ్వర స్వామిని ప్రత్యేక దర్శనం చేసుకుని పూజలు చేసి తదనంతరం భరతమాతను నమస్కరించి భక్తుల కొరకు దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన వసతులను పర్యవేక్షించి భక్తులకు ఉన్న ఇబ్బందులను అధికారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సద్దుల మధుకిషోర్,జిల్లా కార్యవర్గ సభ్యులు గిద్దయ్యశెట్టి,జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి రాజేశ్వరమ్మ,ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి (ఏ మల్లేష్)మద్దిలేటి, యువ మోర్చ మండల అధ్యక్షుడు భూపన మధు,గూడూరు మండల బిజెపి ఇంచార్జ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు

### :- మహాశివరాత్రి సందర్బంగా దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

**హొళగుంద,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని దేవాలయాలు శివనామస్మరణతో మార్మోగి పోయాయి. శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్దఎత్తున దేవాలయాలకు పోటెత్తారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ఎంతో నీష్టతో శివాలయాల్లో స్వామి ప్రత్యేక పూజలు చేసి ఓం నమ:శివాయ..హర..హర..మహదేవ..శంభోశంకర..అంటూ భక్తి పరవశంతో మునిగిపోయారు. ఈ సందర్బంగా భక్తులు మాట్లాడుతూ మహాశివరాత్రి విశిష్టత..జాగారణ ఎలా ప్రారంభమైందంటే హిందువులు ముఖ్యంగా శివభక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకునే పండుగ మహాశివరాత్రి అన్నారు. ఆ మహాశివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు కూడ మహాశివరాత్రి అని పురాణాలు చెబుతున్నాయన్నారు. మహాశివరాత్రికి ఎన్నో ప్రాధాన్యతలు, ప్రత్యేకతలు ఉన్నాయని పురాణాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. పురాణాల ప్రకారం శివుడు గరళం మింగి మానవాళిని కాపాడిన రోజు మహాశివరాత్రి అన్నారు. శివరాత్రి రోజున ఉపవాసం ఉండి రాత్రంతా జాగరణ చేస్తే పుణ్య మోక్షం లభిస్తుందని వేదాలు చెబుతున్నాయన్నారు. మహాశివరాత్రి రోజు శివాలయాలకు వెళ్లి శివుడిని దర్శించుకుని పూలు,ఫలాలతో శివలింగాన్ని పూజిస్తే ఆ పరమేశ్వరుడి కటాక్షం లభిస్తుందని శివభక్తుల బలమైన విశ్వాసం. శివుడు భోళాశంకరుడు పత్రం,పుష్పం,ఫలం,తోయం వీటిని ఏది సమర్పించినా స్వీకరిస్తాడని భక్తులు అంటున్నారు. భక్తిశ్రద్దలతో తనను కొలిచే భక్తులను ఆనందంగా అనుగ్రహిస్తాడన్నారు. జన్మనీకు..శివరాత్రి..అంటారు కాని మహాశివరాత్రి పర్వదినం ఏటేటా వస్తూనే ఉంటుందన్నారు. మనలో నిద్రాణమైన భక్తిని జాగృతం చేస్తూనే ఉంటారన్నారు. అసలు శివరాత్రి రోజు ఉపవాసం ఎందుకు ఉంటారంటే..జాగారణ ఎందుకు చేస్తారంటే..అది ఎప్పుడు ఎలా ప్రారంభమైందంటే..అమృతం కోసం దేవదానులు క్షిరసాగర మదనం చేశారన్నారు. అప్పుడు అమృతం కంటే ముందు హాలహలం పుట్టిందన్నారు. హాలాహలాన్ని అలాగే విడిచిపెట్టేస్తే అది ముల్లోకాలను దహించేసే ప్రమాదం ఉండడంతో దేవదానులందరు భయాందోళన చెందారని అలా హాలాహలం బావి నుండి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణ వేడారన్నారు. లోక రక్షణ కోసం గరళాన్ని తాగి మింగి గొంతులో బంధించి అలా గరళకంఠకుడయ్యాడన్నారు. హాలాహల ప్రవాహానికి శివుడి కంఠం తమిలి నీలంగా మారడంతో నీలకంఠుడిగా పేరు పొందారన్నారు. గళాన్ని గొంతులో బంధించడం వల్ల శివునిలో విపరీతమైన తాపాన్ని పుట్టించసాగింది. ఆ తాపాన్ని తగ్గించుకోవడానికి క్షిరసాగర మదనంలో పుట్టిన చంద్రుడి తలపై ఉంచుకున్నాడన్నారు. నిరంతర తాపోపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నారన్నారు. అయినా శివుడిని హాలాహల తాపం ఇబ్బంది పెడుతూనే ఉంటుందని అందుకే భక్తులు నిత్యం శివలింగాన్ని అభిషేకం చేస్తూనే ఉంటారన్నారు. హాలాహలం మింగినప్పుడు దాని ప్రభావానికి శివుడు మూర్ఛిల్లాడట ఆందోళన చెందిన దేవతలు శివుడుకి మెళకువ వచ్చేంతవరకు జాగారణ చేశారన్నారు. అందుకే ఏటా మఘుబహుళ చతుర్థిశ నాడు వచ్చే మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాసం చేసి జాగారణలో ఉంటారన్నారు. జాగరణ ఉన్న సమయంలో శివనామ సంకీర్తనతో జపధ్యాన్యాలతో కాలక్షేపం చేస్తారన్నారు. ఇదంతా మహాశివరాత్రి పర్వదినాన గల పౌరాణిక నేపథ్యమని నిజానికి శివారాధన పురాణాల్లో ముందునుంచే ఉనికిలో ఉన్నాయని భక్తులు తెలియపరిచారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు

**హొలహార్వి,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** మండలంలోని గూళ్యం,బాపురం,చింతకుంట,బిలేహాలు తదితర గ్రామాల్లో శనివారం శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివరాత్రి వేడుకల సందర్బంగా గాదిలింగేశ్వర స్వామి దేవాలయంలో,క్షేత్రగుడి ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ఆకుపూజ,పంచామృతాభిషేకం,పాలాభిషేకం,గంగపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి మంగళారతులు,నందికోలు ప్రదర్శన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా గూళ్యం గాదిలింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్బంగా ఆంధ్ర,కర్ణాటక భక్తులు భారీగా తరలివచ్చి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బజారప్ప,లింగమల్లప్ప,నల్లన్న,కుమార్,నీలాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడీ పోటీలు

## ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి

**పగిడ్యాల, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా యాదవ, కురువ సంఘాల అద్వర్యంలో మండల కేంద్రమైన పగిడ్యాల సర్వేశ్వరస్వామి అలయం సమీపంలో శనివారం సాయంత్రం కర్నూలు ఉమ్మడి జిల్లాస్థాయి కబడీ పోటీలను మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, ఎస్ఐ నాగార్జున ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడీ క్రీడాకారులు గెలుపుఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. యాదవ కురువ సంఘాల అధ్వర్యంలో జిల్లా స్థాయిలో శివరాత్రి పర్వదినం సందర్భంగా కబడీ పోటీలను నిర్వహించి, క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను‌ప్రోత్సహించడంతోపాటు గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందజేయడం అభినందనీయమనీ మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, ఎస్ఐ నాగార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, తొండ మద్దిలేటి, స్వాములు, మేకల శ్రీనివాసులు, కురువ జంబన్న, యాదవ కురువసంఘాల పెద్దలు, గ్రామపెద్దలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదిరులు పాల్గొన్నారు.

## ‘ముగిసిన రాష్టస్థాయి కబడ్డీ పోటీలు ..’



**పెట్నికోట(కొలిమిగుండ్ల), ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండలంలోని నాయినిపల్లె-పెట్నికోట గ్రామాలమధ్య వెలసిన శ్రీగుండుమల్లేశ్వస్వామి క్రీడా మైదానంలో రాష్టస్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. కబడ్డీ పోటీలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. శ్రీగుండుమల్లేశ్వరుని శివరాత్రి బ్రహోత్సవాల్లో బాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. రాష్టస్థాయి కబడ్డీ పోటీలకు 20జట్లు హాజరు కాగా, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు 20జట్లు హాజరై పోటీలో తలపడగా కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.20వేలు పెట్నికోట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల జట్టు, రెండవ, మూడవ బహుమతి రూ.15, 10వేలు పెట్నికోట ప్రసాద్ జట్టు, నాలుగవ బహుమతి రూ.8వేలు కొలిమిగుండ్ల జట్లు గెలుపొందాయి. బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.15వేలు నంద్యాల నంది ఫిల్లింగ్ జట్టు, రెండవ బహుమతి రూ.10వేలు చిత్తూరు జిల్లా నగరి జట్టు, మూడవ బహుమతి రూ8వేలు నంద్యాల, నాల్గవ బహుమతి రూ.6వేలు కడప జట్లు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల ఉదయ్‌బాస్కరరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, తోళ్లమడుగు సర్పంచ్ మొలక రాజారెడ్డి, నందిపాడు సర్పంచు గుర్విరెడ్డి, సత్యాల్‌రెడ్డి, లాయర్ మహేశ్వరరెడ్డి, ఎర్రగుడి వెంకట్వేరరెడ్డి, కోట జగమేశ్వరరెడ్డి, రిటైడ్ పిఇటి రాఘవయ్య, పిఇటిలు భాష్కరరెడ్డి, మోహన్‌రెడ్డి, రంగస్వామి, శ్రీనివాసులు, శేఖర్, వెంకటేశ్వర్లు, పెట్నికోట కొట్టం సుబ్బారెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి ఐఏఎస్ పౌరులు

## -పోస్టల్ సూపరింటెండెంట్

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సబ్జెక్టు జ్ఞానంతో పాటు బయట సమాజంలో జరిగే విషయాలను కూడ అవగాహన చేసుకుంటే జీవితంలో రాణిస్తారని నేటి విద్యార్థులే రేపటి ఐఏఎస్ పౌరులుగా ఎదగాలని పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్టోబరు 16వ తేదిన పోస్టల్‌శాఖ అధ్వర్యంలో దీన దయాల్ స్పర్శయోజన ప్రాజెక్టు పథకం కింద విద్యార్థులకు మౌఖిక రాతపరీక్షలు నిర్వహించారు. దీంతో గుడ్‌షెప్పర్డ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 12 మంది విజేతలుగా నిలిచారు. వీరికి ఒక్కొక్కరికి సెవింగ్స్ ఖాతాను ఏర్పాటు చేసి వారి ఖాతాలో రూ.6 వేలు నగదును జమచేశారు. ఈపోటీల్లో జంతువులు, హ్యాండ్‌లూమ్స్ వంటి ఇతర సమస్యలతో పుస్తకాలు పరిశీలన చేసిన విద్యార్థులే గెలుపొందడం విశేషమన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పోస్టాపీసుల్లో అన్ని సౌకర్యాలతో పాటు అన్ని పథకాలు అమలుచేస్తున్నామన్నారు. మెయిల్స్‌తో పాటు సేవింగ్స్‌ఖాతాలు, ఎంఐఎస్ ఖాతాలు, టిడిఎస్ ఖాతాలతో పాటు రైల్వేతో అనుసంధానం చేసుకొని పార్సల్స్ కూడ డెలివరీచేసే ప్రక్రియను ప్రారంభించామన్నారు. గుడ్‌షెప్పర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ జేస్సీపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి కాంపిటేషన్ పరీక్షల్లో పాల్గొనే విధంగా చిన్నతనం నుంచే విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని బయట ప్రపంచంలో ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్నిరంగాల్లో మెరుగుపరిచేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన గుడ్‌షెప్పర్డ్ పాఠశాల విద్యార్థులను అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ‘శివనామస్మరణతో

## మార్మోగిన శ్రీశైలక్షేత్రం’

శివశివ ఓ శ్రీశైల మల్లయ్య నిన్ను కన్నూలారా చూసేందుకు మొము తరలివచ్చాము. ఓంనమ: శివయాఅంటూ శ్రీశైలం గిరులు మారుమ్రోగుతున్నాయి.భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి దర్శన బాగ్యం కోరకు క్యూలైన్లు కిటకిటాలాడుతున్నాయి.శ్రీగిరిక్షేత్రం జనసంద్రమైయింది.అష్టదశ శక్తిపీఠం జోతిర్లింగ స్వరూపుడైన భ్రమరాంబా సమేత మల్లికార్జునుడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదుకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏనిమిదోవ రోజైన శనివారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి.అనంతరం లోక కల్యాణ కోసం జపాలు,పారయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు,పంచావరణార్చనలు,శివపంచాక్షరి, నిత్యవాహనాలు,రుద్రహోమం,చండీహోమం,కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోష కాల పూజలు,జపానుష్టానాలు,రుద్రపారాయణలు, హోమాలు జరపించబడుతున్నాయి.పండుగ నాడు ప్రభోత్సవం:-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా పండుగనాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం భక్తజనసందోహం నడుమ వైభవంగా నిర్వహించబడింది.రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు పలు రకాల పుష్పాలతో పుష్పాలంకణ చేయడం జరిగింది.తరువాత శ్రీశైలక్షేత్ర ప్రదాన వీదుల్లో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో కోలాటం,చెక్కభజన,రాజబటుల వేషాలు, జాంజ్‌పథక్,జానపద పగటి వేషాలు,గోరవనృత్యం,బుట్టబోమ్మలు,తప్పేటచిందు బీరప్పడోలు, నందికోలసేవ,ఢమరుకం,చిడతలు,శంఖం,పిల్లన్నగ్రోవి తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.ఆలయ ఉత్సవంలో నందివాహనాదీశులైన ఉత్సవమూర్తులు:-వాహనసేవలలో బాగంగా పండుగనాడు శ్రీస్వామిఅమ్మవార్లు నందివవాహనాదీశులై భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ఉత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది.లింగోధ్భవకాల మహారుద్రాభిషేకం:-మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని రాత్రి గం.10.00ల నుండి శ్రీస్వామివారికి లింగోధ్భవకాల మహారుద్రబిషేకం జరిపించబడింది.రుద్రమంత్రాలను పఠిస్తుండగా,దాదాపు 4 గంటలకు పైగా జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీస్వామివారికి అబిషేకం జరిపించబడింది.ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికాగుండంలోని జలంతోనూ,పంచామృతాలతోనూ,పలు ఫలోదకాలతోనూ ఈ అబిషేకం నిర్వహించబడింది.పాగాలంకరణతో పెండ్లి కుమారుడైన మల్లన్న:-బ్రహ్మోత్సవాలలో జరిగే పాగాలంకరణకు ఎంతో ప్రత్యేకత ఉంది.మన వివాహలలో పెండ్లి కుమారునికి తల పాగా చుట్టడం ఒక సంప్రదాయం,ఈ అచారమే శ్రీశైల ఆలయంలో పాగాలంకరణ పేరుతో ఆనవాయితీగా కొనసాగుతుంది.ఈపాగా స్వామివారి గర్బాలయ విమాన శిఖరం నుండి ముఖమండపంపై ఉండే నందులను అనుసంధానం చేస్తూ అలంకరించబడుతుంది.

**పాగాలంకరణ విశిష్టత:-**పాగాలను సమర్పించే భక్తులు నియమంతో భక్తిని మేళవించి రోజుకు ఒకమూర చొప్పున సంవత్సరంలో 365 మూరల పొడవుతో ఈ పాగాను నేస్తారు.ఈ పాగాలను అలంకరించే వ్యక్తి దిగంబరుడై పాగాను అలంకరిస్తాడు.దిగంబరుడై అలంకరించవలసి ఉన్నందున పాగాలంకరణ సమయంలో ఆలయంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తారు.చిమ్మచీకటిలో పాగాలంకరణ చేయడం ఎంతో నేర్పుతో కూడుకోన్న పని.యధావిదిగా రాత్రి గం.10.00ల నుండి ప్రకాశం జిల్లా,చీరాల మండలం,హస్తినాపుర గ్రామానికి చెందిన పృధ్వీ వేంకటేశ్వర్లు తాను స్వయంగా తెచ్చిన పాగాతో పాటు ఇతర భక్తులు సమర్పించిన పాగాలను కూడా స్వామివారికి అలంకరిస్తాడు.

ప్రత్యేక వేదికపై కల్యాణోత్సవం:-పండుగ నాడు రాత్రి గం.12.00లకు స్వామి అమ్మవార్లకు కల్యాణోత్సవం వైభవంగా జరిపించబడింది.ఈ కల్యాణోత్సవంలో స్వామివారు పట్టువస్త్రాన్ని ధరించి,తలపై ఒకవైపు గంగమ్మను,మరోవైపు నెలవంకను,మెడలో రుద్రాక్షమాలను,నుదుట విభూతి రేఖలను,పట్టువస్త్రాలను ధరించి పెండ్లి కుమారుడుగా ముస్తాబు అయ్యారు.కాగా అమ్మవారు కూడా పట్టువస్త్రాలను ధరించి,నుదుట కల్యాణ తిలకాన్ని,బుగ్గన చుక్కను,సర్వాభరణాలను ధరించి పెండ్లి కుమార్తె అయి స్వామికి సరిజోడనిపించారు.మంగళతూర్యానాదాలతో,వేదమంత్రాల నడుమ నేత్రానందంగా ఈ కల్యాణోత్సవం జరిపించబడింది.అంతకు ముందు ఈ లీలా కల్యాణానికి కంకణాలను స్వామిఅమ్మవారి అభరణాలను,యజ్ఞోపవీతాన్ని,భాషికాలను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకోని వచ్చారు.ఈ కల్యాణోత్సవంలో లోకకల్యాణాన్నికాంక్షిస్తూ ముందుగా అర్చకస్వాములు కల్యాణోత్సవ సంకల్పాన్ని పఠించారు.తరువాత కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది.ఆ తరువాత వృద్ది అభ్యుదయాల కోసం పుణ్యాహవచనం చేసారు.స్వామిఅమ్మవార్ల మధ్య తెర సెల్లను ఏర్పరచి మహసంకల్పం పఠనం చేయబడింది.అనంతరం సుముహుర్తం సమయంలో స్వామిఅమ్మవార్లకు జీలకర్ర,బెల్లం సమర్పించారు.ఆ తరువాత మాంగల్యపూజను జరిపించి అమ్మవారికి మాంగల్యధారణ జరిపించబడింది.తరువాత తల ంబ్రాలు,బ్రహ్మముడి కార్యక్రమాలను జరిపి భక్తులకు ఆశీర్వచనాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలొ శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి,ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,జిల్లా,దేవస్థానం అదికారులు,అర్చకస్వాములు,వేదపండింతులు,భక్తులు పాల్గోన్నారు.

## ఓంకారంలో ఎద్దుల

# బలప్రదర్శన పోటీలు

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకార సిద్దేశ్వరస్వామి క్షేత్రంలో శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని నాలుగుపండ్ల ఎద్దుల బలప్రదర్శన పోటీలను శనివారం నిర్వహించారు. ఈపోటీలను ఆలయ చైర్మన్ అన్నెం విశ్వనాథ్‌రెడ్డి,ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ దేరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిసంవత్సరం ఎద్దుల బలప్రదర్శన పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో ఎద్దులు వస్తాయి. మహాశివరాత్రి పండుగ పర్వదినాన మహానందితో పాటు ఈప్రాంతంలో బలప్రదర్శన పోటీలు నిర్వహించేందుకు కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈపోటీల ద్వారా ప్రజల్లో ఉత్తేజాన్ని, నూతనోత్సవాన్ని నింపేందుకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈపోటీల్లో పాల్గొనే పోటీదారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పిట్టం పెద్దరామసుబ్బారెడ్డి, యర్రం గోపాల్‌రెడ్డి, దేరెడ్డి పిట్టం నాగేంద్రారెడ్డి, షేక్ అన్నా, జిసిపాలెం బలరామిరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికి ఆ పరమేశ్వరుని
# కృప,కటాక్షాలు ఎల్లవేళల ఉండాలి
### - శివనామస్మరణతో మారుమోగిన దేవాలయాలు
### - మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలందరికి ఆ పరమేశ్వరుని కృప,కటాక్షాలు ఎల్లవేళల మనందరిపై ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయం నందు మహా శివరాత్రి సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. మంత్రి గుమ్మనూరు జయరాం తల్లి శారదమ్మ,సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు,గుమ్మనూరు నారాయణస్వామిలు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామ సమీపంలో వెలసిన బెళగుండ ఆంజనేయస్వామి దేవాలయంలో కూడా మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఓం నమ:శివాయా..హరహర మహదేవ..శంభోశంకర..అంటూ మంత్రి కుటుంబ సభ్యులతో భక్తి పరవశంలో మునిగిపోయారు. అనంతరం మహాశివరాత్రి సందర్బంగా శివుడిని



దర్శించుకుని పూలు,ఫలాలతో శివలింగాన్ని పూజిస్తే పరమశివుడి కటాక్షం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ వీరేష్,ఎంపిపి భర్త శ్రీధర్,కోకన్వినర్ వీరేష్,హనుమయ్య,దీపక్,గోవింద్,ఆర్కె ఈరన్న,రాజశేఖర్ తదితరులున్నారు.

# యాగంటికి టీటీడీ పట్టువస్త్రాలు సమర్పించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని దంపతులు



**బనగానపల్లె,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా యాగంటి ఉమామహేశ్వరస్వామి వారికి టీటీడీ తరుపున పట్టువస్త్రాలను టీటీడీ పాలక మండలి సభ్యులు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులు సమర్పించారు.యాగంటి దేవస్థానం చరిత్రలో మొట్టమొదటిసారిగా టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఇదే మొదటిసారి.ఉదయం టీటీడీ మరో పాలక మండలి సభ్యులు మారుతిప్రసాద్ దంపతులు తిరుమల నుంచి పట్టువస్త్రాలను తీసుకురాగా వాటిని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతులు తల పై పెట్టుకుని మేళతాళాలతో ఆలయ ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి గర్భగుడిలో స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు ఎం.దస్తగిరిరెడ్డి,ట్రెజరర్ వై.రామారెడ్డి,బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు,ఎస్ఐలు పి.రామిరెడ్డి,జగదీశ్వరరెడ్డి,రామాంజనేయరెడ్డి,సీఎం రాకేష్‌లు,అర్చకులు మహేష్ శర్మ,సత్యమయ్య శర్మ,దేవేంద్ర శర్మ,లోకనాథ్ శర్మ,చిన్న,ఆలయ సిబ్బంది,శివమాలాధారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణమ్మా నీ క్యాడర్ ఏంటమ్మా....
### - వాస్తవాలు ఏమిటో తెలుసుకుని మాట్లాడాలి : వైసీపీ మహిళా నాయకురాళ్లు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త ;** గుడిసె క్రిష్ణ మ్మా టీడీపీలో నీ క్యాడర్ ఏమిటీ..... ఒకరిపై విమర్శ లు చేసే ముందు వాస్తవాలు ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని వైఎస్సార్సీపీ మహిళా నాయకురాళ్లు జిలేకాబీ, వైఎస్సార్సీపీ ఆదోని మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీలక్ష్మి అన్నారు. శనివారం వారు పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నాయకురాలిగా చెప్పుకుంటూ రోజూ సోషల్ మీడియా ముందుకొచ్చి ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిపైన, ఆయన తనయుడు మనోజ్‌రెడ్డిపైన ఆదోని వైసీపీ పార్టీ నాయకులపైన ఇష్టం వచ్చినట్లు పసలేని ఆరోపణలు చేస్తూ, భూకబ్జాలు జరుగుతున్నాయి, దోచుకుంటున్నారు, దాచుకుంటున్నారు అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడే క్రిష్ణమ్మకు ధైర్యం ఉంటే మా ఎమ్మెల్యే కుటుంబం గానీ, వైసీపీ నాయకులు అక్రమంగా అన్యాయంగా దౌర్జన్యంగా ఎవరి భూములు గానీ, స్థలాలు గానీ కబ్జా చేసినట్లు నిరూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. మిల్లులు మూతబడ్డాయి, ఆదోని ఎడారిగా తయారయ్యిందని యువతకు ఉపాధి అవకాశాలు లేవు అంటూ పదేపదే మాట్లాడే క్రిష్ణమ్మ మిల్లులు గురించి మాట్లాడేటప్పుడు ఆలోచన చేసి మాట్లాడాలన్నారు. ఎందుకంటే కొత్తారిమిల్లు, రాయలసీమ మిల్లు లాంటి పెద్ద ఫ్యాక్టరీలు అన్నీ కూడా మీ నాయకుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే మూతపడ్డాయన్నారు. విషయాన్ని గుర్తుంచుకుని వాస్తవాలు మాట్లాడాలన్నారు. అలాగే మా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, మా యువనేత మనోజ్‌రెడ్డి రెండు రోజుల క్రితం కూడా మా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి మెడికల్ కాలేజీ, ఆదోని ఫోర్‌లైన్ బైపాస్, పట్టణంలోని రోడ్ల విస్తరణకు,



డిగ్రీ కళాశాలల విషయాలు చర్చించి నిధులు విడుదల అయ్యేలాగా కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఆదోనిని అన్నివిధాలా అభివృద్ధి సాయిప్రసాద్‌రెడ్డి మాత్రమే చేయగలరన్నారు. క్రిష్ణమ్మతో పాటు టీడీపీ నాయకులు ఈ విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. క్రిష్ణమ్మ అబద్ధాలు చెప్పడం మానుకుని వాస్తవాలు మాట్లాడితే ఎప్పుడో ఒకరోజు నాయకురాలిగా గుర్తింపు పొందుతావని, లేనిపక్షంలో నీవు ఇప్పటిలాగే ఎప్పటికీ కార్యకర్తగానే మిగిలిపోతావని తెలియజేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఇంట్లో కూర్చొని మైకు ముందు పెట్టుకుని ఇన్ని పసలేని ఆరోపణలు చేస్తున్న గుడిసె క్రిష్ణమ్మకు టీడీపీలో ఏ క్యాడర్ ఉందో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, నాయకురాళ్లు మంజుల, శోభారాణి, శ్రీదేవి, సుగుణ, నాగలక్ష్మి, అన్నపూర్ణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు : టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపడానికి రాష్ట్రంలోని ప్రజలు సిద్దంగా ఉన్నారని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.శనివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అధికార పార్టీ ప్రభుత్వం చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం,ఆంక్షలు విధించడం రాక్షస పాలనకు నిదర్శనమని విమర్శించారు.రాబోయే రోజుల్లో ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రజల,పార్టీల హకు క్కలను కాలరాసేందుకు జీఓ నంబర్ 1 ను ప్రభుత్వం ప్రవేశ పెట్టినట్లు వెల్లడించారు.రాబోయే ఎన్నికల్లో వైసిపిపార్టీకి తమ విలువైన ఓటుద్వారా ప్రజలు తగిన బుద్ది చెబుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,పన్నగ నాగసేన స్వామి,మీడియా కో-ఆర్డినేటర్ విజయరామిరెడ్డి,బిసి సెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,హనుమంతు,ఎంపిటిసి నక్కి వెంకటేష్,నరసింహులు,శివ తదితరులు పాల్గొన్నారు.

## నియంతృత్వ పాలనకు చమరగీతం పాడే రోజులు వస్తున్నాయి



**గోనెగండ్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఏపీ సీఎం జగన్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర లో ఉన్నాయని గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు అన్నారు.శనివారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్బంగా మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు, టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,తిరుపతయ్యనాయుడు,నూరఅహ్మద్‌లు మాట్లాడుతూ ప్రతి పక్షనేత చంద్రబాబునాయుడు పర్యటనను బలభద్రపురంలో అడ్డుకోవడం,పోలీసులు రోడ్డు పై కూర్చోని అడ్డు పడటం ప్రజాస్వామ్య రాజ్యంలో ఎక్కడ చూడలేదని వారు అన్నారు.ఈ లాంటి నియంతలు కాలగర్బంలో కలిసిపోతారన్నారు.ప్రజాస్వామ్య రాజ్యంలో ఎవరి హక్కులను హరించేందుకు వీలు లేదన్నారు.గతంలో మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి,జగన్,షర్మిల కూడా పాదయాత్రలు,సభలు,సమావేశాలు నిర్వహించారు.వారికి ఎలాంటి అడ్డంకులు చేయలేదని వారు తెలిపారు.వచ్చే ఎన్నికలలో టీడీపీ ని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమేష్‌నాయుడు,మిన్నల్లా,భారతం రహంతుల్లా ఫకృద్దీన్,కులుమాల ఉల్లిగడ్డల రాముడు,చాంద్‌బాషా,ఫకృద్దీన్,రామాంజినేయులు,మదీనా,మందకల్లు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు

**మహానంది, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవ రోజు అత్యంతవైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్ల కళ్యాణమహోత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఎఇఓ వీర బ్రహ్మం, ధర్మకర్త మారుతీప్రసాద్‌లు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం పట్టువస్త్రాలను ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డిలకు అందజేశారు. -ఉచిత మెడికల్ క్యాంపులుః మహానంది క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం ఉచిత మెడికల్ క్యాంపులు ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ వారి అధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు, మందుల పంపిణి నిర్వహించినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ అమరనాథ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా సంస్థ తరుపున ప్రతి సంవత్సరం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభానికి ముఖ్య అతిథిగా మహానంది తహశీల్దార్ జనార్థన్‌శెట్టి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు తదితరులున్నారు.



## శ్రీమఠంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు
### - రుద్రాభిషేకం చేసిన పీఠాధిపతి - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మహా శివరాత్రి పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రుద్ర దేవునికి మహా రుద్రాభిషేకం చేశారు.శ్రీమఠం పురోహితులు,పండితులు, విద్యాపీఠం విద్యార్థులతో నమక చమక మరియు వేదమంత్రాల మధ్య ఈ అభిషేకాలు నిర్వహించారు.ఈ వేడుకల్లో ఏపి నుండే కాక తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ వేడుకల్లో ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్ జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్‌ఓ వ్యాసరాజాచారి.ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ‘శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు ..’



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో వెలసిన శైవక్షేత్రాలు శనివారం భక్తుల శివనామస్మరణలతో మారుమోగాయి. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన నేలబిలం మల్లేశ్వరస్వామి, శ్రీగుండు మల్లేశ్వరస్వామి, స్థానిక లలితాసుందరేశ్వరస్వామి, లొక్కిగుండం రామేశ్వరస్వామి, పెట్నికోట కాశీ విశ్వనాథ ఆలయం, కామాటి విశ్వేశ్వరస్వామి, బెలుం సిద్దరామేశ్వరస్వామి తదితర అలయాలతో పాటు పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలా డాయి. తెల్లవారుజామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు అభిషేకా లు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగాలకు పురోహితులు ప్రత్యేక అభిశేకాలు, అర్చనలు చేశారు. మహిళలు ప్రత్యేక ఉపవాస దీక్షలతో శివాలయాల్లో పూజలు నిర్వహించారు. వివిధగ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, మహనంది, యాగంటి తదితర ప్రదేశాలకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. **పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్:-** శ్రీగుండు మల్లేశ్వరుని సన్నిధిలో జడ్పీ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎర్రబోతుల ఉదయ్‌బాస్కరరెడ్డి, ఎర్రబోతుల తులశమ్మ, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, సత్యాల్‌రెడ్డి, సర్పంచులు మొలక రాజారెడ్డి, ఈశ్వరయ్య, మహేశ్వరరెడ్డి, నందిపాడు గుర్విరెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, కామిని తిమ్మారెడ్డి తది తరులు గుండుమల్లేశ్వరుని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, గంగాయా నము, పుణ్యాహావచనము, రుద్రాభిశేఖము, తదితర పూజలు నిర్వహించారు. శ్రీప్రసన్న పార్వతీ సమేత గుండుమల్లేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మరోవైపు పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాత్రికి అలయ అవరణంలో బాలనాగమ్మ పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సంధర్భంగా పట్టణంలో భక్తులతో శివాలయాలు కిక్కిరిసి పోయాయి. శనివారం పురాతన దేవాలయమైన శ్రీఉమ రామలింగేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి వారికి ఆలయ అర్చకులు భక్తులచే అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు చేయించారు. రాత్రి 12 గంటల అనంతరం శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు కేదారేశ్వరప్ప, గంగప్ప, నాగరాజు తెలిపారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.3.38లక్షల ఆదాయం

**బేతంచెర్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.3,38,102ల ఆదాయం చేకూరినట్లు ఆలయ ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులు కేశఖండన,వసతి గృహాల అద్దె,దర్శన టిక్కెట్ల విక్రయం,లడ్డూ ప్రసాదాల విక్రయాలతోపాటు భక్తుల విరాళాల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.ఇందులో స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం డోన్ మండలం చింతలపేట గ్రామానికి చెందిన మారం వెంకటేశ్వరరెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.1,00, 116లు,తెలంగాణకు చెందిన టి.మద్దిలేటి కుమార్తె ప్రవళ్లిక పేరు మీద రూ.50వేలు,కర్నూలుకు చెందిన కురువ వెంగన్న రూ.25వేలు విరాళం ఇచ్చినట్లు వారు తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈవో,చైర్మన్‌లు పర్యవేక్షణ చేయడం జరిగింది.

## గడ్డివాము దగ్ధం - రూ.1.50లక్షల నష్టం

**బేతంచెర్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో శనివారం గడ్డివాముకు నిప్పంటుకుని రూ.1.50లక్షల నష్టం వాటిల్లినట్లు చాకలి తిమ్మయ్య కుమారుడు చాకలి ఎర్రగుడి చిన్న మద్దిలేటి వాపోయారు.పశువుల పెంపకంలో భాగంగా పశుగ్రాసం కోసం గ్రామంలోని కల్లందొడ్డిలో 12ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని సేకరించి గడ్డివాము వేసుకున్నారు.ప్రమాదం ఎలా చోటు చేసుకుందో తెలియదుకాని మంటలు చెలరేగడంతో గ్రామస్తులు,బాధితులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.ఈ సమాచారం అందుకున్న డోన్ విపత్తుల నివారణ కేంద్రం సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికి అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది.దీంతో రూ.1.50లక్షల నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల కోసం సేకరించిన గ్రాసం దగ్ధం కావడంతో తీవ్ర నష్టం జరిగిందని రైతు వాపోయారు.

## అహోబిలంలో వైసీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి దంపతుల పూజలు



**బనగానపల్లె,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం నరసింహస్వామి దేవస్థానంలో శనివారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు,వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి దంపతులు లక్ష్మి నరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనతోపాటు లాయర్ నాగేశ్వరరెడ్డి దంపతులు మరియు దొనపాటి మహేశ్వరరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.వారు క్షేత్రానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి గర్భగుడిలోకి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శాలువలతో సత్కరించి స్వామివారి జ్ఞాపికను అందజేసి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం సందర్భంగా లక్ష్మినరసింహస్వామిని దర్శించుకుని బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అలాగే రాబోయే 2024లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని అలాగే బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన స్వామివారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండం శేషిరెడ్డి



**బనగానపల్లె,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం మండలం లోని పలుకూరు గ్రామంలో ఓం శాంతి ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సిస్టర్ సావిత్రి ఆధ్వర్యంలో జరిగిన చతుర్ధ జ్యోతిర్లింగా కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీశైల మల్లికార్జునస్వామి వారికి,సోమనాథ లింగేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వేదపండితులు గురుమూర్తి గుండం శేషిరెడ్డికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాఘవయ్య,జగదీశ్వరరెడ్డి,వడ్డె వెంకటేష్,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.



## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి
### తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు

**పగిడ్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మాపురం అంచవద్ద నివాసం వుంటున్న కుమ్మరి వెంకటరమణ సోదరుడు రాజు కుమారుడు శివ (22) విద్యుత్ షాక్‌కు గురై శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మండ్లెం గ్రామంలో నివాసం వుంటున్న రాజు దంపతులు హైదరాబాద్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. హైదరాబాద్‌వెళ్లడంతో సోదరుడు వెంకటరమణ ఇంటివద్ద పెద్ద కుమారుడు శివను వుంచారు. 9వతరగతి చదువుతున్న లక్ష్మన్న చిన్నకుమారుడు పగిడ్యాల ఎస్సీ బాలుర వసతిగృహంలో వదిలి వెళ్లిపోయారు. అప్పుడప్పుడు వచ్చి వెళ్లెవారు. పెద్ద కుమారుడు విద్యాత్‌షాక్‌కు గురై మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడు శివ తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ నాగార్జున శనివారం తెలిపారు. శివ పార్థివదేహాన్ని నందికొట్కూరు అసుపత్రికి తరలించి పొస్టుమార్టం నిమిత్తం వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందనీ, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నాగార్జున తెలిపారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న ప్రముఖులు



**మంత్రాలయం,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి రామచంద్ర హుద్దర్,తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి డి.నాగార్జున శనివారం కుటుంబ సమేతంగా మంత్రాలయం విచ్చేశారు .వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల.పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు పాలకుర్తి తిక్కారెడ్డి రూ.50 వేలు విరాళం అందజేత

**కౌతాళం, ఫిబ్రవరి18, ప్రభాతవార్త ;** మండలంలోని పొదలకుంట గ్రామంలో ఏర్పాటు చేయనున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ తనవంతుగా రూ.లక్ష సాయం చేస్తానని చెప్పడం జరిగిందని, ఇప్పుడు రూ.50 వేలు గ్రామ నాయకులకు అందించడం జరిగిందన్నారు. వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు ప్రతిఒక్కరు విరివిగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రంగస్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు అమరేష్ తదితరులున్నారు.

